# అన్ని పాఠశాలల్లో స్వతంత్ర వజ్రోత్సవాలు



## డీఈవో భిక్షపతి

**ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యూరో**

ఆజాదికా అమృత మహోత్సవంలో భాగంగా ప్రతి ప్రభుత్వ ప్రయివేటు పాఠశాల 75 సం.ల స్వతంత్ర వజ్రోత్సవాలను అమలు చేయాలని డీఈవో బొల్లారం భిక్షపతి అన్నారు. ప్రభుత్వ ఆదేసానుసారం ఈ కార్యక్రమాలకు సంబంధించిన ప్రయివేటు ప్రభుత్వ పాఠశాలల ప్రదానోపాధ్యాయులకు సెయింట్ ఆల్ఫెన్స్ ఉన్నత పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఈ నెల 8 నుంచి 22 వరకు ప్రభుత్వం నిర్దేశించిన కార్యక్రమాలు చేయాలని, ఇందుకు చేయాల్సిన పాఠశాలలను ముస్తాబు చేసి విద్యార్థులకు వ్యాసరచన, వక్తృతం, పాటలు , ఏకపాత్రాబినయం ప్రభాత బేరి జెండా వందనం మిగతా 2లో

సూర్య
15 వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
శనివారం 06, ఆగస్టు 2022 పేజీలు - 8

# కాంగ్రెస్‌ను ఎదుర్కొనే సత్తా లేక మోడీ ఈడీని ప్రయోగించారు

- మునుగోడు గడ్డమీద ఎగిరేది కాంగ్రెస్ జెండానే
- కష్టకాలంలో కలిసి పని చేద్దాం
- చరిత్ర హీనుడు రాజగోపాల్‌రెడ్డి
- మునుగోడు ఉప ఎన్నికల్లో కాంగ్రెస్‌దే గెలుపు
- టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి





**ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యూరో**

కాంగ్రెస్‌ను ఎదుర్కొనే సత్తా లేక మోడి ప్రభుత్వం ఈడీని ఉపయోగించిందని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మునుగోడు నియోజక వర్గంలోని చండూరులో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా మునుగోడు గడ్డ మీద ఎగిరేది కాంగ్రెస్ జెండానే అని ఆయన అన్నారు. మునుగోడు ప్రజలు ఎంతో కష్టపడి రాజగోపాల్‌రెడ్డిని గెలిపిస్తే బీజేపిలోకి పోయేందుకు అమిత్‌షా దగ్గర 21 వేల కంట్రాక్టులు తెచ్చుకున్నారని ఆయన ఆరోపించారు. కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మునుగోడు అభివృద్ధికి రాజీనామ చేస్తున్నానని మోసం చేస్తున్నాడని కేవలం కాంట్రాక్టుల కోసమే అని ఆ పార్టీలో చేరుతున్నాడని అన్నారు. చరిత్ర హీనుడు, దుర్మార్గుడు, నీచు కమీన్ కుత్తే రాజగోపాల్‌రెడ్డి అని మండి పడ్డారు. నేను 30 రోజులు జైలులో ఉంటే అమిత్‌షా 90 రోజులు జైలులో ఉన్నాడని అలాంటి వ్యక్తి పక్కన ఉండగా నా పక్కన ఉంటే ఏమిటని ప్రశ్నించారు. పార్టీ కష్టకాలంలో ఉంటే ఇలాంటి దిగజారుడు రాజకీయాలకు పాల్పడి కంట్రాక్టుల కోసం కాంగ్రెస్‌ను వెన్నుపోటు పొడిచిన రాజగోపాల్‌రెడ్డిని మునుగోడు ప్రజలు తరిమి కొట్టాలని పిలుపు నిచ్చారు. ఒక వేళ ఉప ఎన్నికల్లో మునుగోడు నియోజక వర్గంలో కాంగ్రెస్ ఓడిపోతే పార్టీకి ఏమి కాదన్నారు. పార్టీ కష్టకాలంలో ఉందని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త రాబోయే ఉప ఎన్నికల్లో అందరు అండగా ఉండి కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలన్నారు. ఎవరు ఎన్ని కుట్రలు నాపై చేసినా వెంట్రుక పీకలేరన్నారు. కాంగ్రెస్ కార్యకర్తపై ఈగ వాలినా ఊరుకునేది లేదని నేను నిత్యం కార్యకర్తల వెన్నంటి ఉంటానని ఎవరు కూడా అధైర్య పడవద్దని మునుగోడు నాయకకులకు, కార్యకర్తలకు హామి ఇచ్చారు. దుష్టశక్తులు నలుమూలల నుంచి నాపై 120 కేసులు పెట్టారని ఎవరెన్ని కుట్రలు పన్నినా తాను కాంగ్రెస్ పార్టీ కోసం నిరంతరం పని చేస్తానన్నారు. త్వరలో ప్రతి మండలం వస్తా..ప్రతి యువకుడిని కలుస్తానని ఆయన కార్యకర్తలకు మనోధైర్యం కల్పించారు. కాంగ్రెస్‌కు వెన్నుపోటు పొడిచిన కోమటిరెడ్డి రాజగోపాల్రెడ్డికి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని విజ్ఞప్తి చేసారు. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ రాజగోపాల్‌రెడ్డి చర్యలను తీవ్రంగా కండిస్తున్నట్లు చెప్పారు. మునుగోడు ప్రజల నమ్మకం వమ్ము చేసిన ఘనుడు రాజగోపాల్‌రెడ్డి అని ఆయన పార్టీని వీడిన పెద్ద నష్టం లేదన్నారు. కాంగ్రెసు కంచుకోట ఉమ్మడి నల్లగొండ జిల్లా అని రాబోయే రోజుల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. బీజేపీ మతోన్మాద పార్టీ హిందుముస్లింల మధ్య చిచ్చు పెట్టి రాజకీయ లబ్ది పొందాలని చూస్తుందన్నారు. దోచుకోవడం, దాచుకోవడమే బీజేపి, టీఆర్‌ఎస్‌ల పని అన్నారు. ఉప ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్దంగా ఉండాలన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి ఎవరైనా గెలిపించాలన్నారు. మాజీ మంత్రి దామోదర్‌రెడ్డి మాట్లడుతూ రాజగోపాల్‌రెడ్డిని ఏనాడు సస్పెండ్ చేయాల్సి ఉందని గతంలో ఉత్తమ్‌పై ఎన్నోసార్లు నోరు పారేసుకున్నాడన్నారు. వెంకటరెడ్డి అమిత్‌షాచుట్టు ఎందుకు తిరుగుతున్నాడో సమాదానం చెప్పాలన్నారు. బ్రదర్స్ పార్టీని వీడినంత మాత్రాన నష్టం లేదన్నారు. కోమటిరెడ్డి బ్రదర్స్ బ్రాండు లేదని అంతా కాంగ్రెస్ బ్రాండే అన్నారు. మాజీ సీఎల్‌పీ నేత కుందూరు జానారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తెచ్చేలా కలిసి కట్టుగా కష్టపడాలన్నారు. కొంత మంది స్వార్థం కోసం పార్టీ మారాడాన్ని ఖండిస్తున్నామన్నారు. 130 ఏళ్లుగా ఎన్నో ఉద్యమాల్లో కాంగ్రెస్ కీలకంగా పని చేసిందన్నారు. కేంద్రం పెట్రోలు, డీజీల, గ్యాస్‌పై ధరలు పెంచుతు సామాన్యుడిని నడ్డి విరుస్తుందని కేంద్ర ప్రభుత్వంపై మండి పడ్డారు. అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్ మాట్లాడుతూ కోమటిరెడ్డి వెంకటరెడ్డిపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. వెంకటరెడ్డి నియోజక వర్గ పరిధిలో ఎన్నికలు వస్తుంటే అమిత్‌షా మోడి దగ్గర మోకరిల్లడం ఏమిటన్నారు. ఉంటే కాంగ్రెస్‌లో ఉండు లేకుంటే దొబ్బేయాలన్నారు. ఈ కార్యకర్తల సమావేశంలో సీనియర్ నాయకులు చిన్నా రెడ్డి, సీతక్క, అంజన్‌యాదవ్, బలరాంనాయక్, సంపత్‌కుమార్, అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

# మూసీ ప్రక్షాలన బీజేపీతోనే సాధ్యం

**బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్**

**మూసి ప్రక్షాళనకు 4 వేల కోట్లు ఖర్చు చేస్తానన్న మాటలేమైనయ్**

**కేంద్రం ఇచ్చిన 344 కోట్లు ఏమైనయ్?**

భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ః మూసి ప్రక్షాలన బీజేపితోనే సాధ్యమవుతుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్ అన్నారు. 4వ రోజు సంగ్రామ యాత్రలో భాగంగా శుక్రవారం భూదాన్‌పోచంపల్లి మండల పరిధిలోని పెద్దరావుపల్లి, గౌసుకొండ, ముక్తాపూర్‌లో బండి సంజయ్‌కుమార్ పాదయాత్ర కొనసాగింది. వారికి నాయకులు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పెద్దరావులపల్లి గ్రామంలో స్థానిక ప్రజలతో జిల్లా అధ్యక్షుడు పి.వి. శ్యాంసుందర్‌రావు ఆధ్వర్యంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. వానలోనే యాత్ర కొనసాగించి ఈ సందర్భంగా స్థానిక ప్రజలు మూసీ నీటితో పడుతున్న కష్టాలను మూసీ నీటి వల్ల తినే తిండి కూడా కలుషితమైందన్నారు. ప్రజల సమస్యలు అడిగారు. మూసి నదిని 4 వేల కోట్లు ఖర్చు పెట్టి ప్రక్షాలన చేస్తానని హుస్సేన్ సాగర్‌ను కొబ్బరి నీల్లలా మారుస్తానని చెప్పిన మాట తప్పిన ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. ఈసారి మీద్దకు కేసీఆర్ వస్తే చెట్టుకు కట్టేసి మూసీ నీటితో స్నానం చేయించండి అని పినాయిల్ పోసి కడగండని అప్పుడైన బుద్ధి వచ్చి ప్రక్షాలన చేస్తాడేమో అని అన్నారు. మూసీ నీటితో పంటలు నాశనమవుతున్నాయన్నారు. ఓట్ల కోసం మేము ఇక్కడకు రాలేదని ప్రజల సమస్యలు తెలుసుకోమని మోడీ పంపితే ఇక్కడికి వచ్చామన్నారు. 2002లో అద్వాని మూసి ప్రక్షాలన కోసం రూ. 344 కోట్లు కేటాయించారని తెలిపారు. కేసీఆర్‌కు 300 ఎకరాల పాం హౌస్ ఉంది తన పామ్ హౌజ్‌కు నీటి కోసం 200 కి.మీ. దూరం ఉన్న కాలేశ్వరం నుంచి నీరు రప్పించుకున్నాడని అందుకు లక్షా 30 వేల కోట్లు ఖర్చు చేసాడన్నారు. మిగతా 2లో





# హోంమంత్రి అమిత్‌షాను విడివిడిగా కలిసిన కోమటిరెడ్డి బ్రదర్స్

**నల్లగొండ జిల్లా బ్యూరో**



నల్లగొండ రాజకీయ నేతలు కోమటిరెడ్డి బ్రదర్స్ ఢిల్లీలో శుక్రవారం కేంద్ర హోం మంత్రి అమిత్‌షాతో బేటి అయినట్లు సమాచారం. ముందుగా కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అమిత్‌షాను కలిసారు. బీజేపిలో చేరిక, మునుగోడు బహిరంగ సభపై చర్చించినట్లు తెలుస్తోంది. అధికారికంగా మునుగోడు సభలోనే చేరుతాననే సంకేతాలు అందుతున్నాయి. అనంతరం పార్లమెంట్‌లో ఉన్న కోమటిరెడ్డి వెంకటరెడ్డి హోంమంత్రి అమిత్‌షాను కలిసారు. తెలంగాణ వరద సహాయం కోసమే హోంమంత్రిని కలిసానని వరద నష్టాలపై అమిత్‌షాతో చర్చించానని మీడియా సమావేశంలో వెంకటరెడ్డి తెలిపారు. వరదలతో రూ. 1400 కోట్ల నష్టం వాటిల్లిందని ఆయన తెలిపారు. తాను హోంమంత్రిని కలవకపోయి ఉంటే తెలంగాణ రాష్ట్రానికి నష్టం జరిగేదన్నారు. తెలంగాణ కోసం పదవి త్యాగం చేసిన వ్యక్తిని తాను అని పదవుల కోసం వెంటపడే వ్యక్తికి కాదని ఒక వేళ పార్టీ మారాలనుకుంటే బరాబరు చెప్పి పోతానని వెంకటరెడ్డి చెప్పడంతో కాంగ్రెస్ పార్టీలో కలకలం రేపుతోంది. వెంకటరెడ్డి వ్యాఖ్యలపట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆయన సోదరుడు రాజగోపాల్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీకి ఎమ్మెల్యే పదవికి రాజీనమ చేసిన విషయం తెలిసిందే. రాజగోపాల్‌రెడ్డి రాజీనామ వల్ల రెండు, మూడు నియోజక వర్గాలకు నష్టం జరిగే అవకాశం లేకపోలేదని ఒక వేళ వెంకటరెడ్డి కూడా కాంగ్రెస్‌ను వీడితే అయిదారు నియోజక వర్గాలను కోల్పోతామని కాంగ్రెస్ అధిష్టానం బావిస్తున్నట్లు తెలుస్తోంది. కోమటిరెడ్డి బ్రదర్స్ అమిత్‌షాను కలువడం వెనుక మిగతా 2లో

# స్వామి వారిని దర్శించిన విదేశీయులు



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్‌ః గుట్ట లక్ష్మీనర్సింహస్వామిని అమెరికాకు చెందిన భార్యభర్తలు శుక్రవారం దర్శించారు. ఆలయ పరిసరాల్లో తిరిగి సందడి చేసారు. ఆలయ నిర్మాణాన్ని చూసి చక్కగా నిర్మించారని పేర్కొన్నారు. విదేశీయులు కనిపించడంతో పలువురు భక్తులు వారితో సెల్ఫి ఫొటోలు దిగారు.

# అన్ని పాఠశాలల్లో స్వతంత్ర వజ్రోత్సవాలు

(మొదటిపేజీ తరువాయి)

మొదలగునవి షెడ్యూల్ ప్రకరం నిర్వహించి విద్యార్థుల్లో జాతీయ సమైక్యతను పెంపొందించాలని ప్రతి పాఠశాల షెడ్యూల్ ప్రకారం విద్యార్థులకు గాంది సినిమా స్థానిక థియేటరులో చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో సెక్టోరియలు ఆఫీసర్లు, మండల విద్యాధికారులు, వివిద పాఠశాలలప్రదానోపాద్యాయులు, ప్రిన్సిపల్సు హాజరయ్యారు.

# మూసీ ప్రక్షాలన బీజేపీతోనే సాధ్యం

(మొదటిపేజీ తరువాయి)

కేసీఆర్ ఏమో అమీర్ అవుతు మిమ్మల్ని బికారోల్లను చేస్తున్నాడన్నారు. కేసీఆర్ తన కుటుంబానికే ఉద్యోగాలు ఇచ్చుకున్నాడన్నారు. నమో మూసీ పేరుతో జిల్లా అధ్యక్షుడు పి.వి శ్యాంసుందర్‌రావు 108 కి.మీ. పాదయాత్ర చేసినట్లు తెలిపారు. రాష్ట్ర నాయకులు జిట్టా బాలకృష్ణారెడ్డి ప్రజల సమస్యల కోసం పాదయాత్ర చేయగా ఊరూరా వాటర్ పిల్టర్లను పెట్టించాడు. ఈ పిల్టర్లకు ఇప్పుడు టీఆర్ఎస్ పేరుతో నడిపిస్తున్నారన్నారు. ఓట్ల కోసం కేసీఆర్ ఇచ్చే నోట్లు తీసుకోండి ఓటును మాత్రం బీజేపికి వేయండి. మీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని బండి అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గొంగిడి మనోహర్‌రెడ్డి, జిట్టా బాలకృష్ణారెడ్డి, గూడూరు నారాయణరెడ్డి, కాసం వెంకటేశం, సిని నటి వంకాయల కవిత, జిల్లా ఇన్‌చార్జి నందకుమార్, చేనేత రాష్ట్ర నాయకులు కర్నాటి ధనంజయ, దాసరి మల్లేశం, సురకంటి రంగారెడ్డి, జిల్లా కార్యదర్శి చింతల రామకృష్ణ, అధికార ప్రతినిధి కొంతం శంకర్, నోముల గణేష్, ఎన్నం శివకుమార్, చిక్క కృష్ణ, మండల అధ్యక్షులు మేకల చొక్కారెడ్డి, పట్టణ అధ్యక్షులు దోర్నాల సత్యం, మహిళ మోర్చా ఉపాధ్యక్షురాలు బండిరాల సుశీల, ముసునూరు యాదగిరి, భానుచందర్, సీత శివ, వినయ్ చారి రామకృష్ణ, నిఖిల్ పాల్గొన్నారు.

# హోంమంత్రి అమిత్‌షాను విడివిడిగా కలిసిన కోమటిరెడ్డి బ్రదర్స్

(మొదటిపేజీ తరువాయి)

మతలబు ఏంటని కాంగ్రెస్ వర్గాలు తర్జన బర్జన పడుతున్నాయి. భవిష్యత్‌లో ఇలాంటి నష్టం ఇంక జరగకుండా జాగ్రత్త పడేందుకు కాంగ్రెస్ అధిష్టానం మునుగోడు నియోజకవర్గంలో పెద్ద ఎత్తున బహిరంగ సభను ఏర్పాటు చేసి నాయకులకు, కార్యకర్తలకు మనో ధైర్యం కల్పించారు. రాజగోపాలురెడ్డి వెంట ఎంపీపీలు, జెడ్పీటీసీలు, సర్పంచులు వెళ్లకుండా ఉండి రాష్ట్రంలో కొనసాగుతున్న రాక్షస పాలన అంతమొందించాలంటే రాబోయే ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని అత్యధికమెజార్టీలో గెలిపించాలని కాంగ్రెస్ అధిష్టానం కార్యకర్తలకు నాయకులకు విజ్ఞప్తి చేసారు. కోమటిరెడ్డి బ్రదర్స్ డిల్లీలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను కలువడం వెనుక మతలబు ఏమిటని ఆరా తీస్తున్నారు. మునుగోడు నియోజక వర్గంలో కాంగ్రెస్‌ను తిరిగి అధికారంలోకి తెప్పించేందుకు ఇప్పటి నుంచే బీసీ, ఓసి, అభ్యర్థులను ఎంపిక చేసేందుకు కాంగ్రెస్ అధిష్టానం చర్చలు సాగిస్తుంది. అదికంగా మునుగోడు నియోజక వర్గంలో బీసీలు ఉండటంతో బీసీ సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థిని నిలబెట్టాలా, మాజీ మంత్రి పాల్వాయిగోవర్ధన్‌రెడ్డి కూతురు స్రవంతిని బరిలోకి దింపాలా లేక మరెవరైనా కొత్త అభ్యర్థిని ఎంపిక చేయాలనే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. రాజగోపాలురెడ్డి రాజీనామాతో రాష్ట్ర రాజకీయాల్లో కాకుండా నల్లగొండ జిల్లాలో పలు చర్చలకు దారి తీస్తుంది. రాజగోపాల్‌రెడ్డి బీజేపిలో చేరి మునుగోడులో పోటి చేస్తే తప్పకుండా ఓడించాలని కాంగ్రెస్ నాయకులు మునుగోడులో కార్యకర్తలకు ధైర్యం నింపారు. తమ్ముడి బాటలో వెంకటరెడ్డి కూడా రాజీనామ చేసే పరిస్తితి ఏంటని కాంగ్రెస్ అదిస్టానం ఆలోచనలో పడినట్లు తెలుస్తోంది.

# చెట్లతో మానవాళి మనుగడ

## ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య







కోదాడ టౌన్, మేజర్‌న్యూస్ : చెట్లతో మానవాళి మనుగడ సాధ్యమని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. 15వ వార్డులో హరితహారం నిర్వహించారు. కౌన్సిలర్ షఫీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మల్లయ్యను ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ హరితహారంలో కోదాడను అగ్రభాగంలో నిలపాలని కోరారు. కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, కౌన్సిలర్ షఫీ, ఆర్వో విజయేందర్ రెడ్డి, సోమన్న, నాగరాజు, బొడ్ల శ్రీను, చింతల నాగేశ్వరరావు, ఫిరోజ్, ఆరిఫ్, మహముది, రఫీ, రహీం, యాసిన్ పాల్గొన్నారు.

# ఎంఆర్‌పీఎస్ దీక్షలు



గుర్రంపోడు, మేజర్‌న్యూస్ ః మండల తహసిల్దార్ కార్యాలయం ఎదుట ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరన సాధన కోసం ఎంఆర్‌పీఎస్ మహాజన సోషలిస్టు పార్టీ ఆద్వర్యంలో నిరసన రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. మహాజన సోషలిస్టు పార్టీ సాగర్ నియోజక వర్గ కో ఇన్‌చార్జి పోలెని యాదయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పి జిల్లా ఇన్‌చార్జి ఆడెపు నాగార్జున మాట్లాడారు. బీజేపీ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లుకు ఆమోదం తెలిపి గ్రామాల్లోకి ప్రచారంకు రావాలని లేని పక్షంలో పల్లెల్లోకి వస్తే దాడులు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గాదెపాక కోటేష్, దున్న ఈదయ్య, మేడి సైదులు, మామిడి నరేష్ పాల్గొన్నారు.

**నేరేడుచర్ల ః** మండల కేంద్రంలోని యం ఆర్ పి యస్ ఆఫీస్ వద్ద 3వ రోజు రిలే



నిరహర దీక్షలు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు యం ఆర్ పి యస్ యం యస్ పి అనుబంధ సంఘాలు చేసిన నిరసన దీక్షలో యం ఆర్ పి యస్ జిల్లా ఉపా. ద్యాక్షులు యడవల్లి చంద్రయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన దీక్షకు సిపిఐ జిల్లా కార్య వర్గ సభ్యులు ధూళిపాల ధనుంజయ నాయకులు సంఘీభావం తెలిపిన సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలో కల్పించిన రిజర్వేషన్ ఫలాలు దక్కాలంటే యస్సి వర్గీకరణ జరిగి తీరాలన్నారు. వర్గీకరణ బిల్లును అమలుకు యం ఆర్ పి యస్ పక్షాన తమ పార్టీ ఎప్పుడూ అండగానే ఉంటుందని అన్నారు. ఈ దీక్షలో యంఆర్‌పిఎస్ యూత్ అధ్యక్షులు పూట్కూరి సైదులు, టౌన్ నాయకులు ఇంజమూరి పున్నయ్య, నాగరాజు, కాంతయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పల్లాను మర్యాదపూర్వకంగా కలిసిన పీఏపల్లి టీఆర్ఎస్ నాయకులు



పీఏపల్లి, మేజర్‌న్యూస్‌ః శుక్రవారం హైదరాబాద్‌లో పట్టభద్రుల ఎమ్మెల్సే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని పీఏపల్లి మండలం ఎంపీపీ వంగాల ప్రతాప్‌రెడ్డి, టీఆర్ఎస్ మండల అధ్యక్షులు ఎల్గురి వల్లపురెడ్డి, అర్వపల్లి నర్సింహ, గోలి యాదగిరిలు మర్యాద పూర్వకంగా కలిసి రైతుల సమస్యలు వివరించారు. పల్లాకు బోకే అందజేసారు.

# సీఎంఆర్ చెక్కులు ఇంటింటికి తిరిగి పంపిణి



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్‌ః ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కులను పట్టణంలో ఇంటింటికి తిరిగి డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి, యాదాద్రి మున్సిపల్ చైర్మన్ ఎరుకల సుధా హేమేందర్‌గౌడ్‌లు పంపినీ చేసారు. వారు శుక్రవారం గుట్టలోని తాడూరి శంకరమ్మ పాండుకు 3 లక్షల 20 వేలు, గ్యదపాక సునితకు 31500 రూ. చెక్కులకు వారి ఇల్లకు వెల్లి అందజేసారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎంఎలుఎ సునిత సహకారంతో ముఖ్యమంత్రి కేసీఆర్ సంక్షేమ పథకాలకు నిధుల కొరత లేకుండా ప్రజలకు అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కర్రె వెంకటయ్య, పెలిమెల్లి శ్రీధర్‌గౌడ్, మిట్ట వెంకటయ్య, పాపట్ల నరహరి, కిసరి బలరజుగౌడ్, ఆరె శ్రీధర్‌గౌడ్, సూదగాని పెద్దరాజులుగౌడ్, కన్యల నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

# 210 కిలోల గంజాయి పట్టివేత

## డీఎస్పీ వెంకటేశ్వరరెడ్డి





కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ పోలీసులు 210 కిలోల గంజాయి పట్టుకున్నారు. డీఎస్పీ వెంకటేశ్వరరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఎస్సై ఎం నాగభూషణరావు ఆధ్వర్యంలో పోలీసులు తనిఖీలు నిర్వహిస్తుండగా మహారాష్ట్రకు చెందిన నీలేష్ సుభాష్ లండ్గే 210 కిలోల గంజాయిని ఇన్నోవా కారులో తరలిస్తూ పట్టుబడినట్లు వివరించారు. సీఐ నరసింహారావు, ఎస్సైలు నాగభూషణరావు, రాంబాబు, మగ్దూం అలీ, శ్రీనివాస్, సైదులు, సిబ్బంది సతీష్, యల్లారెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, రాజేంద్ర ప్రసాద్‌లను అభినందించారు.

# అక్రమంగా నిల్వచేసిన గ్యాస్ సిలిండర్‌లు పట్టివేత

వలిగొండ, మేజర్‌న్యూస్ : మండలకేంద్రానికి చెందిన మారగొని లింగస్వామి ఇంట్లో అక్రమంగా నిల్వ చేసిన 3 పెద్ద సిలిండర్లు, 8 చిన్న సిలిండర్లను సమాచారం తెలుసుకున్న భువనగిరి ఎస్ ఓ టి పోలీసులు దాడి నిర్వహించి పట్టుకొని స్థానిక పోలీసులకు స్వాధీనం చేయగా వారు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై ప్రభాకర్ తెలిపారు.

## ఈ నెల 22, 23న జరిగే

# సీపీఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

## గోదా శ్రీరాములు, సీపీఐ యాదాద్రి జిల్లా కార్యదర్శి

రామన్నపేట, మేజర్‌న్యూస్ ః ఈ నెల 22,23న జరిగే సీపీఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గోదాశ్రీరాములు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో సీపీఐ మండల కౌన్సిల్ సమావేశం శివరాత్రి సమ్మయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా వచ్చిన ఆయన మాట్లాడారు. ప్రస్తుత రాజకీయాలు చూస్తుంటే బూర్జువా పార్టీల వారు ఎవరు ఎప్పుడు ఏ పార్టీలో ఉంటారో ఏ పార్టీలోకి వెళతారో అర్థం కాని పరిస్థితి ఉందని, అధికారం కోసం పెట్టుబడిదారులు పార్టీలు మారుతూనే ఉంటారన్నారు. ప్రజల కోసం పోరాడుతు ప్రజల పక్షాన ఉంటు నీతి నిజాయితీతో ప్రజలకు సేవ చేస్తున్న కమ్యూనిస్టు పార్టీ సీపీఐ మాత్రమే నని, అధికారంలో ఉన్న లేకున్నా నిరంతరం ప్రజల కోసం ప్రాణ త్యాగాలు, జీవిత త్యాగాలు చేసిన వారు సీపీఐ నాయకులని అన్నారు. ఈ సమావేశంలో సీపిఐ జిల్లా సహయ కార్యదర్శి యానాల దామోదర్‌రెడ్డి, సీపీఐ మండల కార్యదర్శి ఊట్కూరి నరసింహ, సీపీఐ మండల సహాయ కార్యదర్శి ఎర్ర రమేష్‌గౌడ్, సీపీఐ నాయకులు బాలగోని మల్లయ్య, ఊట్కూరి భగవంత, గంగాపురం వెంకటయ్య, రచ్చ యాదగిరి, ఊట్కూరు కృష్ణ, జగన్నాథం పంతులు, వీరమల్ల ముత్తయ్య, బొడ్డుపల్లి కాడయ్య, ఎస్ఆర్ఎన్.చారి, మొగిలి కృష్ణ, ఎర్రబిక్షపతి, పల్లె మల్లేశం పాల్గొన్నారు.



# ఛలో ఢిల్లీని విజయవంతం చేయాలి



కరపత్రం ఆవిష్కరిస్తున్న నాయకులు

సూర్యాపేట టౌన్, మేజర్‌న్యూస్ ః ఈనెల 8,9 తేదీల్లో నిర్వహించే ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు తప్పెట్ల శ్రీరాములు మాదిగ అన్నారు. శుక్రవారం ఖమ్మం క్రాస్‌రోడ్డులోని అంబెద్కర్ విగ్రహం వద్ద ఛలో ఢిల్లీ కార్యక్రమ కరపత్రాలను రాష్ట్ర ఉపాధ్యక్షులు జానయ్య మాదిగ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి రాగానే 100 రోజుల్లో పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టి ఆమోదిస్తామన్న బీజేపీ హామీని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లుపై తీర్మానాలు చేసిన రాష్ట్రాలు బిల్లు ఆమోదించేలా కేంద్రంపై వత్తిడి తీసుకరావాలని అన్నారు. రానున్న పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి అమోదించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో టీఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆందోళనలు ఉదృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పుట్టల శ్రవణ్ మాదిగ, నియోజకవర్గ ఇన్‌చార్జీ కత్తి ఉపేందర్, మండల అధ్యక్షులు బొడ్డు మల్సూర్, ఎడవెల్లి రాము, గుడిసె ఉపేందర్, వల్దాస్ శంకర్, బాషపంగు సత్యం, సూరారపు నాగయ్య, నాగేందర్ శ్రీను, సాయి, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# నివాళులర్పించిన తెరాస నాయకులు



నివాళులర్పిస్తున్న నాయకులు

సూర్యాపేట టౌన్, మేజర్ న్యూస్ః తెరాస జిల్లా నాయకులు జాటోత్ మకట్‌లాల్, కౌన్సిలర్ కమల తండ్రి డాకు నాయక్ శుక్రవారం మరణించారు. ఆయన మృతదేహానికి మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్ కుమార్, తెరాస పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు సవరాల సత్యనారాయణ, బూర బాలసైదులు గౌడ్, తెరాస జిల్లా నాయకులు రామగిరి నగేష్ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# ఎంఆర్‌ఓ వెంకట్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెల్పిన వక్స్‌బోర్డు ప్రోటెక్షన్ కమీటి



భువనగిరి, మేజర్‌న్యూస్ ః భువనగిరి పట్టణ ఎంఆర్‌ఓ వెంకట్‌రెడ్డి జన్మదినంను పురష్కరించుకుని భువనగిరి వక్స్ బోర్డు ప్రోటెక్షన్ కమీటి సభ్యులు ఎండి ఇంతియాజ్ ఆద్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించినారు. ఈ సందర్బంగా ఎంఆర్‌ఓను శాలువాతో సన్మానించి,కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెల్పారు. ఈ సందర్బంగా మాటలాడుతు గత కొన్ని సంవత్సరాలుగా భువనగిరి పట్టణంలో ఎంఆర్‌ఓగా విధులను నిర్వహిస్తు,పేద ప్రజలకు,రైతులకు వచ్చిన సమస్యలను వేంటనే పరిష్కరిస్తు అందరి వాడిగా ఉన్నారని తెల్పారు. వీరు కుటుంబ సమేతంగా ఆయురారోగ్యాలతో జీవించాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్టు తెల్పారు. ఈ జన్మదిన వేడుకలలో జిల్లా ఉపాద్యక్షులు ఎండి ఇస్తియాక్ తదితరులు పాల్గోన్నారు.

# మునుగోడుకు బయలు దేరిన భువనగిరి కాంగ్రేస్ పార్టీ శ్రేణులు



భువనగిరి, మేజర్‌న్యూస్ఃశనివారం రోజున మునుగోడులో జరుగు కాంగ్రేస్ కార్యకర్తల సమావేశానికి భువనగిరి నుండి కాంగ్రేస్ నాయకులు మరియు కార్యకర్తలు అధిక సంఖ్యలో బయలు దేరినారు.

# భువనగిరి ఖిల్లాపైకి ఉచితంగా ప్రవేశం కల్పించాలి

## – కాచరాజు జయప్రకాశ్ రావు



భువనగిరి, మేజర్‌న్యూస్ ః యాదాద్రిభువనగిరి జిల్లా కేంద్రంలోని భువనగిరి ఖిల్లాపైకి కూడ ఎచిత ప్రవేశం కల్పించాలని సామాజిక వేత్త కాచరాజు జయప్రకాశ్ అన్నారు. ఈ సందర్బంగా మాటలాడుతు ఆజాది కా అమృత్ మహోత్సవం సందర్బంగా కేంద్ర ప్రభుత్వం గోల్కొండ కోట,చార్మినర్ మొదలగు ప్రదేశాలకు 8 రోజులు ఉచిత ప్రవేశాలు కల్పించిన సందర్బంగా భువనగిరి ఖిల్లాకు కూడ ఉచిత ప్రవేశం కల్పించాలని కోరారు.

# పెంచిన ధరలకు నిరసనగా భువనగిరి జిల్లా కేంద్రంలో నిరసన

## – ప్రమోద్ కుమార్

భువనగిరి, మేజర్‌న్యూస్ ః ఏఐసీసీ పిలుపు మేరకు పెంచిన ధరలకు నిరసనగా భువనగిరి పట్టణంలో కాంగ్రేస్ పార్టీ ఆద్వర్యంలో నిరసనలు, ధర్నా కార్యక్రమమును నిర్వహించారు. ఈ సందర్బంగా మున్సిపాల్ కాంగ్రేస్ ఫ్లోర్ లీడర్ ప్రమోద్ కుమార్ మరియు మాజీ మున్సిపాల్ చైర్మన్ బర్రె జహంగీర్ మాటలాడుతు కేంద్ర ప్రభుత్వం పెట్రోల్,డిజిల్,గ్యాస్ మరియు జిఎస్టీలను పెంచి,పేద మధ్యతరగతి ప్రజల పై భారాలను మోపి,కార్పోరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్నారని తెల్పారు. గత ఏడు సంవత్సరాల నుండి నిరుద్యోగులతో ఉద్యోగాలు ఇవ్వకుండ చోద్యం చూస్తున్నారని తెల్పారు. ప్రపంచ దేశాలలోనే ఆగ్రగామిగా ఉన్న భారత దేశంను అధోగతి పాలు చేసారని తెల్పారు. ప్రభుత్వ రంగ సంస్థలను తెగ నమ్ముతున్నారని తెల్పారు. ఈ ప్రభుత్వాలను గద్దె దింపే వరకు కాంగ్రేస్ పార్టీ ప్రజలకు అండగా ఉంటుందని తెల్పారు. ఈ కార్యక్రమములో కౌన్సిలర్స్ పడిగెల రేణుక ప్రదీప్,ఈరపాక నర్సింహ,సలావుద్దీన్,కోల్ల దుర్గా భవాని గంగాధర్,దర్గాయి హరిప్రసాద్,మంగ ప్రవీణ్,మజీర్,బబ్లు,కొల్లూరు రాజు,అందె నరేష్,దర్గాయి దేవేందర్,చిన్న కబీర్,హరిరాజు పాల్గోన్నారు.



# ఎమ్మెల్యే పై విమర్శలు తగదు



వలిగొండ, మేజర్‌న్యూస్ : వలిగొండ నుండి తొర్రూరు వరకు గల రోడ్డును ఆర్ అండ్ బి అధికారుల నుండి నేషనల్ హైవే వారు తీసుకోవడం దీని అభివృద్ధికి 549 కోట్లు కేటాయించగా అత్యవసర మరమ్మత్తుల కింద కోటి 13 లక్షలతో ప్యాచ్ వర్క్ జరుగుతుందని ఈ విషయాలేవీ తెలుసుకోకుండా ఎమ్మెల్యే పైన అక్కస్సుతోనే వాట్సాప్ వేదికగా కొద్దిమంది అసత్య ఆరోపణలు చేస్తూ ఫైళ్ల శేఖర్ రెడ్డినీ విమర్శించడమే ధ్యేయంగా పెట్టుకున్నారని అలాంటివారు పూర్తిగా విషయం తెలుసుకొని మాట్లాడాలని టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తుమ్మల వెంకట్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఒక ప్రకటన విడుదల చేస్తూ కనీస అవగాహన లేక విమర్శలు చేయడం తగదని అలాంటి వారికి తగిన బుద్ధి చెబుతామని ఆయన అన్నారు.

# కెవిపిఎస్ 3వ రాష్ట్ర మహాసభల కరపత్రం ఆవిష్కరణ



నాగార్జునసాగర్, మేజర్‌న్యూస్ : దళితుల సమస్యల పరిష్కారం సమగ్రాభివృద్ధి లక్ష్యంగా కెవిపిఎస్ రాష్ట్ర3వ మహాసభలు ఆగస్టు7నుండి సంగారెడ్డి లో నిర్వహిస్తున్నట్లు కెవిపిఎస్ జిల్లా నాయకులు దొంతాల నాగార్జున అన్నారు కెవిపిఎస్ తెలంగాణ రాష్ట్ర 3వ మహాసభల గోడపత్రికలను వాల్ పోస్టర్ కెవిపిఎస్ నాయకులతో కలిసి నాగార్జునసాగర్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆగస్టు 7న సంగారెడ్డిలో నీలిదండు కవాతు" ప్రదర్శన - బహిరంగసభ జరుగనుందని తెలిపారు. ముఖ్యఅతిథిగా కేరళ రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రివర్యులు దళిత శోషణ్ ముక్తి మంచ్ జాతీయ అధ్యక్షులు కె  రాధాకృష్ణన్ హాజరవుతున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో కులదురహంకార హత్యలు సాంఘీక బహిష్కరణలు దాడులు దౌర్జన్యాలు పెరిగాయన్నారు. దేశంలో అనుసరిస్తున్న మనువాద విధానాలు రాజ్యాంగం రిజర్వేషన్ల రద్దుకు కుట్రలు చేస్తుందన్నారు. కేంద్ర రాష్ట్ర విధానాలు దళితులకు ఉపాధిని లేకుండా చేస్తుందన్నారు. ఈ విధానాలపై రాష్ట్ర వ్యాపిత కార్యాచరణ రూపొందిస్తామన్నారు. ఆగస్టు 8న ఉదయం 10గంటలకు ప్రతినిధుల ప్రారంభ సభ ను ప్రముఖ సామాజికవేత్త అంబేద్కర్ వాదీ జే బి రాజు ప్రారంభిస్తారని డి ఎస్ ఎం ఎం జాతీయ కార్యదర్శి లిబి వి రాఘవులు అతిదిగా హాజరవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో కేవీపీస్ నాగార్జున సాగర్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు మురగన్ కృష్ణ, చుక్క రమేష్, పల్లవోలా ఏడుకొండలు, కట్ట శ్రీహరి, జాన్సన్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# జానిమియా పార్థివదేహానికి నివాళులర్పించిన నాయకులు



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని వెలు గుపల్లి గ్రామానికి చెందిన టిఆర్ఎస్ గ్రామ కార్య దర్శి, పాల సొసైటీ చైర్మన్ ఎస్.కె.యాకూబ్ తండ్రి ఎస్.కె.జానిమియా మర ణించడంతో వారి పార్థివ దేహానికి మండల టిఆర్ ఎస్ నాయకులు పూల మాల వేసి నివాళులర్పిం చినారు. డి సి సి బి డైరెక్టర్, తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు, మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, మండల ఉపాధ్యక్షుడు దీప్లా నాయక్, వెలుగుపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు మల్లేపక రాములు, ఉప సర్పచ్ మేదాల పరమేష్, గాజుల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# భారత సైనికులకు పోస్టు ద్వారా రాఖీలను అందజేస్తున్న జన సైనికులు



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : రాఖీ పౌర్ణమి పురస్కరించుకొని చౌటుప్పల్ జనసేన పార్టీ మున్సిపల్, మండల కమిటీల ఆధ్వర్యంలో చౌటుప్పల్ పురపాలక పరిధిలోని సక్సెస్ హై స్కూల్ విద్యార్థిని లతో దేశ జవానులకు చౌటుప్పల్ తపాలా కార్యాలయం (పోస్ట్ ఆఫీసు) ద్వారా రాఖీలు పంపించే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ బలి చక్రారెడ్డి మాట్లాడుతూ. దేశ సరిహద్దు ప్రాంతాల్లో మనందరి రక్షణ కొరకై ఒకచేతిలో త్రివర్ణ పతాకం మరో చేత్తో 10 కేజీల తుపాకి చేతబూని,ప్రాణాలను సైతం లెక్కజేయకుండా, దేశం కోసం చావు ఎదురొస్తే గర్వంగా మేము సిద్ధం అంటూ నిలబడే సైనికుడి కై రాఖీలు పంపిణీ కార్యక్రమం మా పాఠశాలలో నిర్వహించినందుకు జనసేన పార్టీ నాయకులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చిట్టిప్రోలు వెంకటేశం, జనసేన పార్టీ మండల అధ్యక్షులు ఫర్నే శివారెడ్డి,మున్సిపల్ అధ్యక్షులు తొర్పునురి లింగస్వామి, ఉపాధ్యక్షులు పెద్దగోని లింగస్వామి,మండల కార్యదర్శి రావుల మల్లేశ్, నాయకులు కల్లెట్ల రాజు,మధు, బ్రాహ్మణ చారి,బొమ్మకంటి నరేశ్, సుల్తాన్ రాజు, పాఠశాలలోని విద్యార్థినిలు పాల్గొన్నారు.

# శ్రీ ఆందోల్ మైసమ్మ దేవస్థానంలో పూజలు నిర్వహించిన పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి





చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం గ్రామ శివారులోని శ్రీ శ్రీ శ్రీ ఆందోల్ మైసమ్మ దేవస్థానంలో పిసిసి అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని పీసీసీ అధ్యక్షుడికి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం మునుగోడు లో జరిగే కాంగ్రెస్ పార్టీ విస్తృత సమావేశానికి బయలుదేరి వెళ్లారు. ఆయనతోపాటు యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ ఉన్నారు.

# మద్యం తాగి వాహనాలు నడపవద్దు

సూర్యాపేట టౌన్, మేజర్ న్యూస్ః మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సూర్యాపేట ట్రాఫిక్ ఎస్సై నరేష్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు డ్రంక్ అండ్ డ్రైవర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడుపుతూ 11 మంది పట్టుబడినట్లు తెలిపారు. వారిని కోర్టుకు హాజరు పర్చగా ఇద్దరు వ్యక్తులకు ఒక రోజు జైలు శిక్ష, జిమానా, మరో 9 మందికి జరిమానా విధించినట్లు తెలిపారు. తల్లిదండ్రులు పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దని తెలిపారు.

# చౌటుప్పల్ పట్టణంలో జాతీయ రహదారి ఇరుపక్కల సర్వీస్ రోడ్లను పూర్తి చేయాలి

**ఎండి జహంగీర్**






చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : ప్రజా సమస్యలను దృష్టిలో పెట్టుకొని చౌటుప్పల్ పట్టణంలో జాతీయ రహదారి ఇరుపక్కల సర్వీస్ రోడ్లను పూర్తి చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఎం పార్టీ ప్రధాన కార్యదర్శి ఎండి జహంగీర్ అన్నారు. శుక్రవారం సిపిఎం చౌటుప్పల్ మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో అసంపూర్తిగా ఉన్న సర్వీస్ రోడ్డును వెంటనే పూర్తి చేయాలని చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామ శివారులో ఉన్న టోల్గేట్ వద్ద జిఎంఆర్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఎం పార్టీ ప్రధాన కార్యదర్శి ఎండి జహంగీర్ పాల్గొని మాట్లాడుతూ జిఎంఆర్ సంస్థ 2012వ సంవత్సరంలో ఏర్పడ్డ నుండి చౌటుప్పల్ పట్టణంలో సర్వీస్ రోడ్డులను పూర్తి చేయకుండా టోల్గేట్ వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. ముఖ్యంగా సర్వీస్ రోడ్లు వాటి వెంట డ్రైనేజీ వ్యవస్థ పూర్తి కాకపోవడంతో 2020 వ సంవత్సరం నుండి చౌటుప్పల్ పెద్ద చెరువు నీళ్లు బయటికి వెళ్ళక దుకాణ సముదాయాలలో నీరు నిలిచి వ్యాపారస్తులు చాలా నష్టపోతుండడమే కాకుండా అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ముఖ్యంగా పాదచారులు కూడా సర్వీస్ రోడ్డు వెంట నడవడానికి అవస్థ పడుతున్నారని మండిపడ్డారు. ఇదంతా చూస్తూ జిఎంఆర్ సంస్థ నిమ్మకు నీరంటకుండా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే జిఎంఆర్ సంస్థ సర్వీసు రోడ్లతో పాటు ప్రధాన కూడలీలలో వై జంక్షన్ లు ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. లేనియెడల పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బూరుగు కృష్ణారెడ్డి, ఎండి పాషా, మున్సిపల్ సిపిఎం పార్టీ కార్యదర్శి బండారు నరసింహ, చౌటుప్పల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్, నాయకులు దండ అరుణ్ కుమార్, రాగీరు కృష్ణయ్య, ఉష్కాగుల రమేష్, ఆకుల ధర్మయ్య, బత్తుల విప్లవ్, గోశిక కరుణాకర్, ఎర్ర ఉషయ్య, గంజి రామచంద్రం, చింతకింది పాండు, బాతరాజు దశరథ ,మొదుగాల రాములు, సప్పిడి శ్రీనివాస్ రెడ్డి, బోయ యాదయ్య, గంట శంకర్ రెడ్డి ,భావండ్లపల్లి స్వామి, నల్ల రమేష్, డాకోజి శ్రీనివాస్, బొమ్మకంటి కృష్ణ, అండాలు, లక్ష్మమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# చల్లారావు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

హుజూర్‌నగర్ టౌన్ మేజర్‌న్యూస్ః పట్టణ కేంద్రంలోని 8వ వారుండ గోవిందపురం గ్రామానికి చెందిన చుట్టగుళ్ళ చల్లారావు గల నెలలో రోడ్డు ప్రమాదంలో చనిపోనాడు. శుక్రవారం వారి నివాసానికి వెళ్ళి వారి కుటుంబాన్ని పరామర్శించి చల్లారావు చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించి ప్రగాడ సానూభూతి తెలిపినారు.



# వీఆర్ఏల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

అడ్డగూడూరు, మేజర్‌న్యూస్: వీఆర్ఏల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వీఆర్ఏ జేఏసీ జిల్లా చైర్మన్ దాసరి వీరన్న డిమాండ్ చేశారు. తహశీల్దార్ కార్యాలయాల ఎదుట వీఆర్ఏలు చేస్తున్న నిరవరధిక సమ్మె శుక్రవారం 12వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా వీఆర్ఏలకు పేస్కేలు అమలు చేస్తామని హామీ ఇచ్చి నేటికి కూడా అమలు చేయలేదని అన్నారు. వీఆర్ఏలు 12 రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం చలనం లేకుండా వ్యవహరిస్తుందని అన్నారు. ప్రభుత్వం వెంటనే వీఆర్ఏల న్యాయమైన డిమాండ్లు పరిష్కరంచే వరకు తమ పోరాటం ఆగదని హెచ్చరించారు. కార్యక్రమంలో వీఆర్ఏల సంఘం మండలాధ్యక్షుడు మేకల యాదగిరి వీఆర్ఏలు బాలస్వామి, మాధవి, వెంకన్న, కృష్ణ, వీరస్వామి, నరేష్, చరణ్, చంద్రమౌళి, నరసింహ, లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

**రామన్నపేట :** గ్రామ రెవిన్యూ సహాయకుల వీఆర్ఏలకు ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీ ప్రకారం పేస్కేలును అమలు చేయాలని వీఆర్ఏల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. వీఆర్ఏల రాష్ట్ర జేఏసీ ఇచ్చిన పిలుపులో భాగంగా మండలంలోని వీఆర్ఏలు చేపట్టిన సమ్మె 12వ రోజుకు చేరుకుంది. శుక్రవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు జరుగుతున్న వీఆర్ఏల సమ్మెను ఉద్దేశించి కల్లూరి మల్లేశం మాట్లాడారు. 55 సం.లు దాటిన వారికి వారసత్వ ఉద్యోగాలు ఇవ్వాలని, వీఆర్ఏ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేసారు.

***ఆట పాటతో మద్దతు తెలిపిన ప్రజానాట్యమండలి..***

12 రోజులుగా సమ్మె చేస్తున్న గ్రామ సేవకులకు ప్రజా నాట్యమండలి మండల కమిటీ ఆద్వర్యంలో ఆట పాటలతో మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, సీపీఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు కందుల హనుమంతు, నాయకులుగంటెపాక శివక్రిష్ణ, వివిద సంఘాల నాయకులు బందెల బిక్షం, నకిరెకంటి రాము, బూడిద బిక్షం, వేముల సైదులు సమ్మెకు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏల సంఘం నాయకులు సీఐటియు జిల్లా కమిటీ సభ్యులు బోల్ల భాషయ్య, వీఆరుఏల సంఘం మండల కార్యదర్శి మాదాసు నర్సింహ, తందాల వెంకన్న, జినుకుల శంకరయ్య, ఎం.డి. గౌసియా, ధనమ్మ, యాదాసు రాములు, సీహెచ్.యాదయ్య, వెంకటయ్య, యూసుఫ్, చల్ల ముత్యాలు పాల్గొన్నారు.

**తుంగతుర్తి :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తాసిల్దార్ కార్యాలయాల ఎదుట వీఆర్ఏలు చేస్తున్నటువంటి నిరవధిక సమ్మె శుక్రవారం నాటికి 12వ రోజుకు చేరింది. వారికి కాంగ్రెస్ పార్టీ తుంగతుర్తి మండల శాఖ అధ్యక్షులు దొంగరి గోవర్ధన్ సంఘీభావం తెలుపుతూ సీఎం కేసీఆర్ అసెంబ్లీలో వీఆర్ఏలకు ఇచ్చినటువంటి పే స్కేల్, అర్హులకు ప్రమోషన్లు, 55 సంవత్సరాలు నిండిన వీఆర్ఏల వారసులకు ఉద్యోగాలు కల్పిస్తామని చేసిన హామీలు అమలు పరిచే విషయంలో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, వారి పోరాటానికి కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు ఇస్తుందని వారి సమస్యలు పరిష్కారం అయ్యేవరకు అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు మారగాని వెంకటయ్య, మహిళా అధ్యక్షురాలు పులి సత్యమ్మ, కాంగ్రెస్ పార్టీ నాయకులు అజయ్, వీఆర్ఏల మండల అధ్యక్షులు వినోద్ రెడ్డి జిల్లా కోకన్వీనర్ మోదాల రాధాకృష్ణ, డివిజన్ ప్రెసిడెంట్ భాస్కర్ వీఆర్ఏలు మాణిక్యం శ్రీకాంత్, పద్మయ్య, ధనమ్మ, అనిత, యాకమ్మ తదితరులు పాల్గొన్నారు.

**నల్లగొండ టౌన్ :** వీఆర్ఏల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని టీఎస్ యుటీఎఫ్ నల్లగొండ జిల్లా కమిటీ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఎడ్ల సైదులు సమ్మెకు మద్దతు తెలిపారు.

**మునగాల :** విఆర్ఏల న్యాయమైన డిమాండ్ల ను పరిష్కరించాలని సిపిఐ పట్టణ కార్యదర్శి జక్కుల వీరశేఖర్,ఏఐవైఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు కాసర్ల రాజేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి జి శివలు అన్నారు.శురకవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు గత 12 రోజులు గా దీక్ష లు నిర్వహిస్తున్న విఆర్ఏల సమ్మె శిభిరాన్ని సందర్శించి సంఘీభావం వ్యక్తం చేస్తూ మాట్లడారు. శాసన సభ సాక్షిగా ముఖ్యంమంత్రి విఆర్ఏలకు పేస్కెళ్ళు, అరుహతలు ఉన్న వారికి పఉదోన్నతులు55 ఏళ్ళు నిండిన వారి వారసులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని చెప్పి నేటి వరకు హామీలు అమలు చేయకపోవడం సరికాదన్నారు. ప్రభుత్వానికి ప్రజల కు వారధిగా ఉంటూ అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్న వారి న్యాయమైన డిమాండ్ల ను అంగీకరించాలన్నారు.ఈ కార్యక్రమం లో ఏఐఎస్ఎఫ్ జిల్లా కౌన్సిల్ సభ్యుడు ఎస్ మల్సూర్,ఏఐఎస్ఎఫ్ నాయకులు షేక్ ముస్తఫా, గోపి, సాయి,అభి తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న అశ్రీసొసైటీ

గరిడేపల్లి మేజర్‌న్యూస్: మండల పరిధీలో ఉన్న పరెడ్డిగూడెం ప్రాథమిక పాఠశాలలో ఆశ్రీ సొసైటీ ఫౌండర్ రామ్ కిషోర్ రెడ్డి పూర్ణిమ రెడ్డి దంపతులు గ్రామంలో ఉన్న పాఠశాలకు 5000 విలువగల మైక్ స్పీకర్ పాఠశాలకు అందజేశారు. గ్రామంలో ఉన్న పాఠశాలను గ్రామ ప్రజల సహయ సహకారలతో అభివృద్ధి చేసుకోవాలని ఆశ్రీ సొసైటీ ఆధ్వర్యంలో ఎటువంటి సమస్యలు ఉన్న మా వంతు సహకారం చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రజిత, అంగన్వాడీ టీచర్ సుగుణ, ఆయా నరసమ్మ, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు పరిసరాలు పరిశుభ్రత పై అవగాహన కార్యక్రమం

గరిడేపల్లి, మేజర్‌న్యూస్ : శుక్రవారం జెడ్పీహెచ్ఎస్ కీతవారిగూడెం స్కూల్ నందు సీజనల్ వ్యాధులు మరియు పరిసరాల పరిశుభ్రపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి హెల్త్ సూపర్వైజర్ అంజయ్య గౌడ్ మాట్లాడుతూ సీజనల్ వ్యాదులు పట దోమల ద్వారా వచ్చే వ్యాధులు మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా, బోదకాలు వ్యాధి, మెదడువాపు వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మరియు నివారణలో భాగంగా దోమలు పుట్టకుండా చూసుకోవాలన్నారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రై డే ఫ్రైడే పాటించాలన్నారు. ఇంటి పరిసరాల్లో ఉండే చెత్తాచెదారం తొలగించాలని మరియు కూలర్లలో, పాత టైర్లలో, తాగి పడవేసిన కొబ్బరి బోండాలలో నిల్వ ఉన్న నీటిని తొలగించాలని మరియు మురికినీటి గుంటలను పూడ్చివేయాలని, పూడ్చలేని గుంటలలో మడ్డి ఆయిల్ లేదా కిరోసిన్ చుక్కలు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ వీరనాయరణ, నర్సిరెడ్డి, రాజకుమారి, ఆశా కార్యకర్తలు విద్యార్థులు పాల్గొన్నారు.

# పులిచింతల జగన్ మోహన్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

హుజూర్‌నగర్ టౌన్, మేజర్‌న్యూస్ : పట్టణ కేంద్రంలో ఇటీవల హుజూర్‌నగర్ కాంగ్రెస్ మాజీ పట్టణ పార్టీ అధ్యక్షులు పులిచింతల జగన్మోహన్‌రెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి శుక్రవారం వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జీలుగు పైరు వలన భూసారం పెరుగుతుంది

## జిల్లా వ్యవసాయ అధికారి డి.రామారావు నాయక్

## డ్రమ్ సీడర్ పద్ధతి పై అవగాహన

పెన్‌పహాడ్ (మేజర్‌న్యూస్) : జీలుగు పైర్ల వలన భూసారం పెరుగుతుందని జిల్లా వ్యవసాయ అధికారి డి.రామారావు నాయక్ అన్నారు. మండల పరిధిలోని దూపాహడ్ గ్రామంలో పచ్చిరొట్ట ఎరువు జీలుగ, వరి పంట నేరుగా విత్తే పద్ధతిని పరిశీలించిన ఆయన రైతులు మితిమీరిన రసాయనిక ఎరువులు, పురుగు మందుల వాడకం వల్ల భూమి పంటల సాగుకు పనికి రాకుండా పోతుందని, పంట పెట్టినా దిగుబడులు రాక రైతులు నష్టపోతున్నారని ఇలాంటి పరిస్థితుల్లో జీలుగ, జనుము, పిల్లిపెసర పంటలను సాగుచేసి పచ్చిరొట్టగా మార్చుకుని పొలాన్ని సారవంతం చేసుకుని పంటలో అధిక దిగుబడులు సాధించుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా రైతు మామిడి జానకి రాములు వ్యవసాయ క్షేత్రంలో వరి పంటలో నేరుగా విత్తే పద్ధతి (డ్రమ్ సీడర్) వల్ల లాభాలైన కూలీల ఖర్చు తగ్గింపు, పంట 15 రోజులు ముందు కోతకు వస్తుందని తెలిపారు. అనంతరం దూపహాడ్ రైతు వేదిక నందు హరిత హారంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కృష్ణసందీప్, వ్యవసాయ విస్తరణ అధికారి కారింగుల గోపి, రైతులు జానక రాములు, వ్యవసాయ విద్యార్థులు జగదీష్, శ్రీకాంత్, శివశంకర్, రితీశ్, రమన్, హర్షవర్ధన్, రైతులు సావిత్రమ్మ, శ్రీదేవి, నాగమణి, ఏడుకొండలు, రవి పాల్గొన్నారు.

# బీర్ల ఆద్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్: గుట్టలో ఏఐసీసీ, టీపీసీసీ పిలుపు మేరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరికి నిరసనగా పట్టణకేంద్రంలో ఆలేరు నియోజక వర్గంలోని అన్ని మండలాల్లో ధర్నాలు చేసారు. ఈ సందర్భంగా గుట్టలో ఆలేరు కాంగ్రెస్ నియోజక వర్గ ఇన్‌చార్జి బీర్ల అయిలయ్య ఆద్వర్యంలో మోడి దిష్టిబొమ్మ దగ్ధం చేసారు. నిత్యావసరాలు పెరుగుదల , గ్యాస్ ధరలు పెంపు, జీఎస్టీ తదితర వాటికి వ్యతిరేకంగా దర్నా చేసామని ఆయన తెలిపారు.

# చాడ కిషన్‌రెడ్డి జన్మదినం

నల్లగొండ టౌన్, మేజర్‌న్యూస్: నల్లగొండలోని ఆర్అండ్‌బి అతిథి గృహంలో టీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్‌రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా టీఆర్ఎస్‌నాయకులు కేక్‌కట్ చేసారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు నారబోయిన బిక్షం, ఎద్దుల్ల అరుణాకర్‌రెడ్డి, ఊర సత్యనారాయణరెడ్డి, కల్వకుంట్ల శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

# మునుగోడు అసెంబ్లి టికెట్ బీసీలకే కేటాయించాలి

## కట్టెకోలు

నల్లగొండ టౌన్, మేజర్‌న్యూస్: మునుగోడు అసెంబ్లి టికెట్ అన్ని రాజకీయ పార్టీలు బీసీలకే కేటాయించాలని శుక్రవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీసీ యువజన సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రదాన కార్యదర్శి కట్టెకోలు దీపేందర్ అన్నారు. ఈ సమావేశంలో ఎలిజాల వెంకటేశ్వర్లు, బోల్లనాగరాజు, వనం వెంకటేశ్వర్లు, కర్నాటి నిరంజన్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నిరసన

మిర్యాలగూడటౌన్, మేజర్‌న్యూస్: నిత్యావసరాలు, పెట్రోలు, గ్యాస్ ధరలను నిరసిస్తు పట్టన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి ఆద్వర్యంలో ఆర్డీవో కార్యాలయం వద్ద కాంగ్రెస్ నాయకులు నిరసన తెలిపి ఆర్డీవోకు వినతి అందజేసారు. ఈ కార్యక్రమంలో బత్తుల లక్ష్మారెడ్డి, ముదిరెడ్డి నర్సిరెడ్డి, గోపగాని మాధవి, నాగునాయక్, చిలుకూరి బాలు, అర్జున్, వెంకటేష్‌గౌడ్ పాల్గొన్నారు.

# దేశానికి ప్రాజెక్టులు కట్టిన ఘనత కాంగ్రేస్ పార్టీదే

నడిగూడేం,మేజర్‌న్యూస్ :దేశానికి ప్రాజెక్టులు కట్టిన ఘనత కాంగ్రేస్ పార్టీదేనని ఎంపిటీసీ గుండు శ్రీను,కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి వేపూరి సుధీర్ లు అన్నారు.శుక్రవారం మండల కేంద్రం లో సాగర్ ఎడమ కాల్వ వద్ద మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ సాగర్ ఎడమ కాలువా ద్వారా నీళ్ళు విడుదల చేసి 55 సంవత్సరాలు పూర్తి అయిన సంధర్భంగా కాల్వ నీళ్ళ లో పూలు చల్లి వేడుక నిర్వహించి ఆనందోత్సవాలు వ్యక్తం చేసారు.కేంద్రం లో బిజేపీ ప్రభుత్వం, రాష్ట్రం లో టిఆర్ఎస్ ప్రభుత్వం కుభేరులకు కొమ్ముమ కాయడం తప్పా పేదలకు చేసింది ఏమీ లేదన్నారు.ఆ ప్రభుత్వాలు కమీషన్ల కోసం పని చేస్తూన్నాయన్నారు.కాంగ్రేస్ పార్టీ ప్రజల కోసం దేశం కోసం పని చేస్తుందన్నారు.రాబోయే ఎన్నికల్లో కేంద్రం లో రాష్ట్రం లో కాంగ్రేస్ పార్టీదే అధికారం అన్నారు.ఈ కార్యక్రమం లో కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకులుఎలక వెంకట్ రెడ్డి,యూత్ కాంగ్రేస్ ప్రధాన కార్యదర్శి గుండు మహేందర్, బిక్షం, మామిడి రామకృష్ణా,వంశీ,చారీ,శ్రీరాం,గోపాల్, శ్రీకాంత్, గోపి, నరేష్, శ్రీను, సాయి తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం మంజూరిలో ఎమ్మెల్యే కృషి ఎనలేనిది

నడిగూడేం,మేజర్‌న్యూస్ :ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం మంజూరి లో ఎమ్మెల్యే బొల్లం కృషి ఎనలేనిదని టిఆర్ఎస్ మండల సమన్వయ కమిటీ సభ్యులు అనంతుల ఆంజనేయులు అన్నారు.శుక్రవారం మండలం లోని బృందావనపురం లో టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కాసాని ఉపేందర్ అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశం లో మాట్లాడారు.ఈ మూడున్నర సంవత్సర కాలం లోనే సుమారు 50 కుటుంబాలకు 20 వేల రూపాయాలు,ఆపైన మూడు లక్షల వరకు లబ్దీదారులకు చెక్కులు అందించారన్నారు.అనంతరం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి లబ్దీదారుడు మల్లయ్య కు మంజూరు అయిన 47,500 చెక్కు ను కాసాని ఉపేందర్,ఎంపిటీసీ గోలి సునీత వెంకటేశ్వర్లు,పిఏసిఎస్ ఛైర్మన్ పుట్టా రమేష్ ల చేతుల మీదుగా అందజేసారు.ఈ కార్యక్రమం లొ మండల ఉపాధ్యక్షులు పుట్టా సీతయ్య,మండల యువత ప్రధాన కార్యదర్శి జమ్మి ఉపేందర్,సీనియర్ నాయకులుమండవ అంతయ్య,కోపూరి నర్సి రెడ్డి,పుట్టా ఎల్లయ్య,కాసాని శ్రీను,బొల్లి బుజ్జయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉపకార వేతనాల దరఖాస్తుల ఆహ్వానం

సూర్యాపేట టౌన్, మేజర్ న్యూస్: 2022-23 విద్య సంవత్సరానికి ఫ్రెస్, రెన్యూవల్ ఫ్రీ మెట్రిక్ ఉపకార వేతనములకు అర్హులైన వారు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కె శంకర్ నాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ, ఎయిడెడ్, కేజీబీవీ, మోడల్ స్కూల్ జిల్లా పరిషత్, మండల పరిషత్, ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న గిరిజన విద్యార్థులు ఉపకార వేతనాల కోసం https:// telanganaepass. cgg.gov.in నందు దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు.

సూర్య



### సూర్య ఎఫెక్టుతో స్పందన

# కదిలిన వైద్య విధాన పరిషత్ కమిషనర్

## ఆసుపత్రిని సందర్శించిన అజయ్‌కుమార్, మాతృనాయక్

## అందుబాటులోకి రానున్న మెరుగైన వైద్యసేవలు



ఎక్స్‌రే విబాగాలను పరిశీలిస్తున్న వైద్య విదాన పరిషత్ కమిషనర్ అజయ్‌కుమార్, మాతృనాయక్



మర్రిగూడలో ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలిస్తున్న వైద్య విదాన పరిషతు కమిషనర్ అజయ్‌కుమార్, మాతృనాయక్

మర్రిగూడ, మేజర్‌న్యూస్ః మండల కేంద్రంలో ఉన్న నూతన ప్రభుత్వ ఆసుపత్రి ప్రారంభం గురించి కొంత కాలంగా సూర్య దినపత్రిక వరుస కథనాలు ప్రచురించింది. ప్రభుత్వ ఆసుపత్రి పారంబోత్సవం ఎప్పుడు..? కలెక్టర్‌కు వినతి పత్రం ఇచ్చిన ఫలితం శూన్యం అనే శీర్షికలతో శుక్రవారం సూర్యదినపత్రికలో ప్రచురించిన విషయం పాఠకులకు విదితమే. వరుస కథనాలు జిల్లా, రాష్ట్ర యంత్రాంగంతో పాటు రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి వరకు కథనాలు వెళ్లాయి. శుక్రవారం రాష్ట్ర వైద్య విధాన పరిషత్ కమిషనర్ అజయ్‌కుమార్ మర్రిగూడ మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి భవనాన్ని సందర్శిం చారు. హాస్పిటల్ ప్రారంబోత్సవానికి చర్యలు తీసుకోనున్నట్లు వైద్య విదాన పరిషత్ కమిషనర్ అజయ్‌కుమార్ తెలిపారు. అనంతరం డీసీహెచ్ ఎస్. మాతృనాయక్ నూతన హాస్పిటల్‌లో సిబ్బందితో మీటింగ్ నిర్వహించారు. అనంతరం ఆయన విలేకరుల సమా వేశంలో మాట్లాడుతు ఆసుపత్రి ప్రారంబానికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని డాక్టర్ల సర్దుబాటు జరుగుతుందని తెలిపారు. దాదాపు పది రోజుల్లో హాస్పిటల్ ప్రారంభమవుతుందని ఆయన అన్నారు. నూతన హాస్పిటల్ ప్రారంభమైతే స్పెషల్ సర్వీసెస్ గైనకాలజి, మెటర్నిటీ ఆర్థోపెడిక్, ఆప్తమాలజి, జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, ఎక్స్‌రే, కార్డియాలజికి సంబంధించిన ఈసీజీ, అల్ట్రాసౌండ్, స్కానింగ్, హెచ్ఐవీ టెస్టు, ల్యాబ్, టీబీ సర్వీసులు పేద ప్రజలకు అందుబాటులో ఉంటాయన్నారు. అనంతరం హాస్పిటల్‌లో ఏర్పాటు చేస్తున్న ఎక్స్‌రేమిషన్, వివిధ పరికరాలను ఆయన దగ్గరుండి గమనించారు. టెక్నిషియన్‌కు మాతృనాయక్ సూచనలు జారీ చేసారు. దీనికోసం ప్రభుత్వం అత్యాధునిక పరికరాలను ఉపయోగిస్తుందని ఆయన తెలిపారు. మర్రిగూడ దావాఖానా డీఎంహెచ్‌వో నుంచి రాష్ట్ర వైద్య విధాన పరిషత్ అధీనంలోకి వెళ్లిపోయిందని ఆయన తెలిపారు. కమ్యూనిటి హెల్తు సెంటర్ 30 పడకల నుంచి త్వరలో ఏరియా 100 పడకల ఆసుపత్రిగా మారుతుందని ఆయన అన్నారు. ఆక్సిజన్‌తో కూడిన అంబులెన్స్ ఇక్కడ కేటాయిస్తారని తెలిపారు. ఆక్సిజన్ సిలిండర్లు 10 వరకు కేటాయించే అవకాశం ఉందని మాతృనాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మెందు మోహన్‌రెడ్డి, ఎంపీడీవో రమేష్ దిన్‌దయాల్, స్థానిక సర్పంచ్ నల్ల యాదయ్య, మెడికల్ అధికారులు డాక్టర్ దీపక్, రాజేష్ పాల్గొన్నారు.

# యాదాద్రి ఆలయాన్ని సందర్శించిన టూరిజం మంత్రి రోజా



యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్ ః యాదగిరిగుట్ట లక్ష్మీనర్సింహస్వామి ఆలయాన్ని ఏపీ టూరి జం మంత్రి ఆర్.కె. రోజా సందర్శించారు. స్వాతి నక్షత్రం సంద ర్భంగా నిర్వహించిన శత ఘటాబిషేకంలో ఆమె పాల్గొన్నారు. అర్చకులు సంప్రదాయ స్వాగతం పలికి వేద ఆశీర్వచనం చేసారు. ఆమె మాట్లా డుతూ సీఎం కేసీఆర్ ఆలయం నిర్మించడం ఆయన పూర్వజన సుకృతమన్నారు. ఆలయం అద్బుతంగా నిర్మించారన్నారు. గతంలో స్వామిని దర్శించిన అనంతరం తనకు మంత్రి పదవి లబించిందన్నారు.

# మునుగోడులో ఎగిరేది మూడు రంగుల జెండా

## టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి

## స్వప్రయోజనాల కోసమే పార్టీని వీడారు

## చండూరు బహిరంగ సభలో రేవంత్‌రెడ్డి





చండూరు, మేజర్‌న్యూస్ః జిల్లాలో మునుగోడు నియోజక వర్గం ఆనాడు నైజాం నవాబులను ఉరికిచ్చిన ఘనత మునుగోడు ప్రజలదని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అన్నారు. నేడు కాంగ్రెస్‌లో అదికారాలు, ఆస్తులు అనుభవించి కాంట్రాక్టర్ల కమిషన్ల కోసం బీజేపిలో చేరుతున్న నీచుడు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. రాజగోపాల్‌రెడ్డిని ప్రజలు తరిమికొట్టాలన్నారు. శుక్రవారం చండూరులో మునుగోడు నియోజక వర్గ స్తాయి బహిరంగ సభలో టీపీసీసీ అధ్యక్షులు అనుముల రేవంత్‌రెడ్డి మాట్లాడారు. నియోజక వర్గ బహిరంగ సభకు 48 గంటలు ముందు కాంగ్రెస్ పిలుపు నిస్తే వేల సంఖ్యలో జనాలు వచ్చారన్నారు. ఇది మునుగోడు విజయానికి శుభ సూచకమన్నారు. తెలంగాన పేగుబందం సోనియా అని, ఈడీ కేసులో వారం నుంచి 8 నుంచి 12 గంటల పాటు వేదిస్తుంటే కేంద్రంలో మోడి, అమిత్‌షాలు కాంగ్రెస్ అధినేత్రి కరోనాతో ఇబ్బందులకు గురవుతున్న తరునంలో పార్టీని అప్రతిష్టపాలు చేసేందుకు బీజేపీ ప్రభుత్వం పథకం ప్రకారమే కేసులో ఇరికించారని ఆవేదన వ్యక్తం చేసారు. కాంగ్రెస్ ఎంపీ, ఎమ్మెల్యే పదవులు అనుభవించి నేడు మునుగోడు నియోజక వర్గంలో 91 వేల ఓటర్లను తాకట్టు పెట్టి బీజేపిలో చేరడం దురదృష్టకరమన్నారు. మునుగోడు నియోజక వర్గంలో ఉప ఎన్నికలు రావాలని కోరుకుంటే కాంగ్రెస్‌కు రాజీనామ చేస్తే మల్లీ కాంగ్రెస్ పార్టీ బీ పార్మసిగెలిపించే వాళ్లని కేవలం కాంట్రాక్టర్లు కమిషన్ల కోసమే గత ఏడాది నుంచి కేసీఆర్‌ను ప్రదర్శించాలంటే బీజేపికి సాధ్యమని సంకేతాలు ఇస్తు కాంట్రాక్టు ఒప్పందం కుదిరిన తర్వాత వర్గ స్తాయిలో కార్యకర్తలతో సమావేశాలు ఏర్పాటు చేసి బీజేపి తీర్థం పుచ్చుకునేందుకు రంగం సిద్ధం చేస్తున్న పరిస్తితులలో ప్రజలు యత్నిస్తున్నారని గుర్తు చేసారు. గత కొన్ని నెలల నుంచి కమ్యూనిస్టు అధికారం లేకున్నా ప్రజల పక్షాన పోరాటం చేసి ఆదరాబిమానాలు పొందిన ఘనత దక్కుతుందన్నారు. అయిదు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచిన ఘనత పాల్వాయి గోవర్ధన్‌రెడ్డికే దక్కిందన్నారు. ప్రదానంగా తాను 30 రోజుల్లో జైలులో ఉన్నానని రాజగోపాల్‌రెడ్డి వంద రోజులో జైలులో ఉన్న అమిత్‌షా కింద ఎలా పని చేస్తావని ఎద్దేవా చేసారు. డబ్బు కోసం ఎంతటి దారుణానికి అయినా దిగజారుతావా అని హేలన చేసారు. దమ్ముంటే ఉప ఎన్నికల్లో బీజేపీ పక్షాన పోటీ చేయాలని సవాలు విసిరారు. ఈ ఎన్నిక తెలంగాణ కాంగ్రెస్ పార్టీకి నాంది పలకాలన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో త్వరలో పర్యటిస్తానన్నారు. ఈ సభకు నల్లగొండ జిల్లా పార్టీ అధ్యక్షులు బాద్యత వహించారు. సొంత ప్రయోజనాల కోసం పార్టీని వీడారని సీఎల్‌పీ నేత బట్టి విక్రమార్క అన్నారు. రాజగోపాల్‌రెడ్డి కాంట్రాక్టు కమిషన్ల కోసం పార్టీని తాకట్టు పెట్టి మోడి అమిత్‌సా భజన చేస్తున్నాడని వారికి ఈ ప్రాంత ప్రజలు బుద్ధి చెబుతారన్నారు. కోమటిరెడ్డి బ్రదర్స్ కాంగ్రెస్‌ను వీడితే జిల్లాలో కాంగ్రెస్ కార్యకర్తలు తగిన గునపాటం చెబుతారని హెచ్చరించారు. ఈ సభలో వైసీపీ సభ్యులు బుసరాజు, ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మాజీ మంత్రి బలరాంనాయక్, కుందూరు జానారెడ్డి, రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, షబ్బీర్ అలీ, మల్లు రవి, శాసన సభ్యులు సీతక్క, చిన్నారెడ్డి, అద్దంకి దయాకర్, బాలునాయక్, పాల్వాయి స్రవంతిరెడ్డి, పల్లె రవికుమార్, పున్న కైలాష్, చల్లమల్ల కృష్ణారెడ్డి, దుబ్బాక నర్సింహారెడ్డి, శంకర్‌నాయక్, అనిల్‌రెడ్డి, చెవిటి వెంకన్నయాదవ్, ఎంపీపీ పల్లె కళ్యాణ్, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు హాజరయ్యారు.

# బిజెపిలో పలువురు చేరిక



వలిగొండ, మేజర్‌న్యూస్ : మండలంలోని ముద్దాపురంకు చెందిన టీఆరెస్, కాం గ్రెస్ పార్టీకి చెందిన కార్యకర్తలు మంద రాములు, మంద మత్స్యగిరి, మీసాల ధర్మ య్య, నర్సింహ, ప్రతాప రెడ్డి, నర్సిరెడ్డి, ముత్తయ్య, చిన్న నర్సయ్య, లక్షయ్యలు శు క్రవారం పోచంపల్లి మండలంలో బిజెపి ఆధ్వర్యంలో కొనసాగుతున్న ప్రజా సంగ్రా మ యాత్రలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ సమక్షంలో బిజెపిలో చేరారు. ఈ కార్యక్రమంలో బంధారపు లింగ స్వామి, దంతురు సత్తయ్య, కనతాల అశోక్ రెడ్డి, మారోజు అనిల్ కుమార్, వెలిమినేటి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# వివాహ కార్యక్రమానికి హాజరైన పాశం

గుర్రంపోడు, మేజర్‌న్యూస్ః తాటికొండ సుధాకర్‌రెడ్డి అనూషల వివాహంనకు టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్‌రెడ్డి హాజరై నూతన వదూవరులను ఆశీర్వదించారు.



# ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్ పట్ల హర్షం



నాగార్జునసాగర్, మేజర్‌న్యూస్ : తెలంగాణరాష్ట్ర ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్‌గా ఇస్లావత్ రాంచందర్ నాయక్ నియామకం పట్ల హర్షం వ్యక్తం చేసినారు. నాగార్జున సాగర్ నందికొండ హిల్ కాలనీలో నాగార్జునసాగర్ నియోజకవర్గ గిరిజన ముద్దుబిడ్డ అయినటువంటి ఇస్లావత్ రాంచందర్ నాయక్‌ని తెలంగాణ రాష్ట్ర ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్ గా ఎంపిక పట్టా హర్షం వ్యక్తం చేసిన ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం సాగర్ పట్టణ అధ్యక్షుడు రమావత్ మోహన్ నాయక్ మాట్లాడుతూ గిరిజన ఆణిముత్యం బంజారా జాతి ముద్దుబిడ్డ అయినటువంటి ఇస్లావత్ రామ చంద్ర నాయక్‌ని నియమించటం ఎంతో సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు మంగతానాయక్, రమేష్ జి టిఆర్ఎస్ నాయకులు స్భావాత్ చంద్రమౌళి, చంద్రయ్య యాదవ్,టిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి కృష్ణ, సంజీవయ్య, ఊర శ్రీనివాస్, కిరణ్ నాయక్ ,దేశ నాయక్ పాల్గొన్నారు.

# చండూరు సభకు భారీగా తరలిన కాంగ్రెస్ శ్రేణులు

వలిగొండ, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చండూరులో శుక్రవారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ ఆత్మ గౌరవ సభకు మండలంలోని కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలివెల్లారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నూతి రమేష్, సామ రాం రెడ్డి, బొల్లా శ్రీనివాస్, పాశం సత్తిరెడ్డి, కంకల కిష్టయ్య, గుండు దానయ్య, పల్లెర్ల సుధాకర్,బతిని లింగయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.